కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో వరంగల్ నేతలు

హనుమకొండ, జూన్ 15 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అధైర్య పడాల్సిన అవసరం లేదని, కచ్చితంగా రాష్ట్రంలో రాబోయేది మన ప్రభుత్వమేనని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కేసీఆర్ వారికి సూచించారు. పార్టీ కోసం పని చేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు.

ట్యాక్స్ బార్ అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నారాయణరావు

హనుమకొండ, జూన్ 15 : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్(పాలక మండలి సభ్యుడు)గా ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ పీవీ నారాయణరావు నియామకమయ్యారు. శనివారం హైదబాద్‌లోని తాజ్ త్రీస్టార్ హోటల్‌లో నిర్వహించిన ఎన్నికల్లో వరంగల్, హైదరాబాద్‌లో చార్టెడ్ అకౌంటెంట్‌గా నాలుగు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న నారాయణరావును గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బొజ్జా మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అధికారిగా సీఏ రితేశ్ మిట్టల్ వ్యవహరించారు. కాగా, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నారాయణరావు కృతజ్ఞతలు తెలిపారు.

కుడా వైస్ చైర్మన్‌గా అశ్వినీ బాధ్యతలు

అశ్వినీ తానాజీ వాకడేకు పూలమొక్క అందజేస్తున్న కుడా ఉద్యోగులు

వరంగల్, జూన్ 15 : కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం కుడా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు, కార్యదర్శి మురళీధర్‌రావు, ఇతర ఉద్యోగులు ఆమెకు పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

వరంగల్, జూన్ 15 : ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గ్రేటర్ కార్పొరేషన్ ఆవరణలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు రూ. 16,600 వేతనాలు చెల్లించేలా 970 జీవోను విడుదల చేసినందుకు క్షీరాభిషేకం చేశారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుల్లా రమేశ్, నాయకులు మేకల దేవేందర్ యాదవ్, పైడయ్య, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నాక్షయింటు నాగవరపు రాజు, తండ్రి: లేట్ నాగవరపు ప్రభాకర్, వయస్సు: 48 సం.లు, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం: కొత్తపేట, వరంగల్ గారు, తేది: 10-06-2024 ఉదయం: 10.30 నిమిషములకు ఉర్సు కరీమాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై వరంగల్ వచ్చు దారిలో అసలు టైటిల్ దస్తావేజు నెం. 7078/2019, తేది: 19-03-2019, శ్రీమతి తుమ్మ ఉప్పలమ్మ, భర్త: తుమ్మ రాజేశు, కొత్తపేట, వరంగల్ గార్ల నుండి వ్రాయించుకున్న వారు శ్రీ నాగవరపు రాజు, తండ్రి: లేట్ నాగవరపు ప్రభాకర్, వయస్సు: 48 సం.లు, వృత్తి: ప్రైవేటు ఎంప్లాయ్, నివాసం: కొత్తపేట, వరంగల్ గారి యొక్క ఒరిజినల్ దస్తావేజు ఎక్కడో పోయినది అని మరియు దొరకడం లేదని నాగవరపు రాజు తెలియజేయుచున్నారు. కావున అట్టి దస్తావేజు ఎవరికైనను దొరికినచో లేదా అట్టి ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో, లేక అట్టి ఒరిజినల్ దస్తావేజు ఎవరి స్వాధీనములో ఉన్నచో వారు ఈ ప్రకటన తారీఖు నుండి వారం (7) రోజులలోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకు వచ్చి లిఖిత పూర్వకముగా అభ్యంతరములు తెలుపగలరు. సకాలములో అభ్యంతరములు రానిచో అసలు దస్తావేజు పోయినది అని మరియు ఇట్టి ఆస్తిపైన ఎలాంటి అభ్యంతరములు లేవు అని నమ్మి నాక్షయింటు లాస్ట్ ఆఫ్ డాక్యుమెంటు సర్టిఫికెట్ పోలీస్ వారి నుండి పొందును. ప్రకటన తేది నుండి వారం రోజులు అనగా (7) రోజులు తరువాత వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు. **ఇంటి హద్దులు:** తూర్పు: హౌస్ ఆఫ్ జనార్దన్, హౌస్ ఆఫ్ డి. చంద్రమౌళి అండ్ రోడ్, పడమర: హౌస్ ఆఫ్ తిరుపతి, ఉత్తరం: హౌస్ ఆఫ్ యన్. రాజేశు, దక్షిణం: హౌస్ ఆఫ్ యన్. జనార్దన్ 15'-0" అండ్ వైడ్ రోడ్.

Sd/- **KOMAKULA BHASKAR,** Advocate,
H.No. 19-9-370/3, Rangashaipet, Khila Warangal,
Warangal. Cell: 9652070317.

20న బల్దియా బడ్జెట్ సమావేశం

వరంగల్, జూన్ 15 : ఈ నెల 20న బల్దియా బడ్జెట్ సమావేశం నిర్వహించనున్నట్లు బల్దియా కార్యదర్శి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 20న ఉదయం 11.30 గంటలకు మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో సమావేశం జరుగుతుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలతో పాటు 2023-24 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలను పరిశీలించి నిర్ణయం తీసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

LEASE/ RENT

★హంటర్ రోడ్, దుర్గాదేవి కాలనీ యందు 1st Floor, 1300 Sft. Open Place Rent (or) లీజుకు ఇవ్వబడును. Cont: 6301853214.
NTW-00

HEALTH CARE

★**ఆత్మీయ రిహాబ్ సెంటర్** యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర॥ **6281476205, 9440325526**
KMM_11679

WANTED

jobs Apply Now!

★**Corel Draw Photo Shop** Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

REAL ESTATE

★**హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ** పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
JANGAON - 9182777565

గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

మేయర్ గుండు సుధారాణి

9వ డివిజన్‌లో గ్రేటర్ కమిషనర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జూన్ 15 : అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్, స్మార్ట్‌సిటీ తదితల నిధులతో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, టెండర్లు పూర్తయిన వాటి పనులు ప్రారంభించాలన్నారు. సమావేశంలో ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, రవికిరణ్, సారంగం, రంగారావు, జేఏవో సరిత పాల్గొన్నారు.

ప్రతిపాదనలు రూపొందించాలి..

అభివృద్ధి పనులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆమె 9వ డివిజన్ పరిధిలోని అలంకార్ జంక్షన్, కాకతీయ కాలనీ, యాదవనగర్, ఈఎల్ఎస్ఆర్, అమృత టాకీస్, హనుమకొండ చౌరస్తా ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాకతీయ కాలనీలో కల్వర్టు సరిగా లేదని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. డ్రైనేజీలు శుభ్రం చేసిన వెంటనే సిల్ట్‌ను తొలగించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీకటి శారద, ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

ధర్మసాగర్, జూన్ 15 : భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తామని ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారం మండలంలోని క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు సంగాల పాల్సన్ రాజ్, బ్రదర్ గోపు జయప్రకాశ్ నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రార్థన మందిరంలో నెల రోజుల్లో వాటర్ ట్యాంక్‌తో పాటు డ్రైనేజీ నిర్మాణం పనులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు.

'ప్రతి నెలా 5లోగా వేతనాలు అందించాలి'

హనుమకొండ చౌరస్తా, జూన్ 15 : అర్చకుల వేతనాలు, ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలపై వారి గురించి సకాలంలో ప్రతి నెలా 5వ తేదీలోగా వేతనాలు అందించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ కోరారు. ప్రజాభవన్‌లో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో అర్చకులు మంత్రిని కలిశారు. దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, అడిషనల్ కమిషనర్ జ్యోతి, అధ్యక్షుడు సీహెచ్ బద్రినారాయణాచార్యులు, కన్వీనర్ పరాశరం రవీంద్రాచారి, రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచారి, గౌరవ సలహాదారు అన్నపూర్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాజీపేట ఏసీపీ తిరుమల్‌రావు

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

కాజీపేట/వరంగల్, జూన్ 15 : బక్రీద్ పండగను ముస్లింలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కాజీపేట ఏసీసీ తిరుమల్‌రావు సూచించారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం పీస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రజలు కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై లవన్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో మత పెద్దలతో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ పీస్ సమావేశం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో విరిగిన ఎడ్లబండి, బోల్తా పడిన బొలెరో వాహనం

ఎడ్ల బండిని ఢీకొట్టిన బొలెరో

కాడెద్దు అక్కడికక్కడే మృతి

ఐనవోలు, జూన్ 15 : ఎడ్ల బండిని బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో కాడెద్దు మృతిచెందింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కొండపర్తి శివారులో భట్టుపల్లి వైపు వెళుతున్న బొలెరో వాహనం ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండపర్తికి చెందిన బొక్కల సురేశ్‌కు చెందిన ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. సురేశ్‌కు కూడా గాయాలయ్యాయి. కాగా, కాడెద్దు మృతి చెందడంతో సుమారు రూ.50 వేల నష్టం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులకు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనుల జాప్యం కారణంగానే కొండపర్తిలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు, జూన్ 15 : తాటి చెట్లను తొలగించిన భూస్వామిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని శనివారం ఆత్మకూరు గౌడ సంఘం నాయకులు ఎక్సైజ్, సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రానికి చెందిన భూస్వామి లక్ష్మారెడ్డి కౌలు దారుడు తోట సదయ్య తమకు సమాచారం ఇవ్వకుండానే తాటచెట్లను తొలగించారని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 30 తాటి చెట్లను తొలగించారని, మరో 30 చెట్లను తొలగిస్తుండగా అడ్డుకోబోయిన గీత కార్మికులపై దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

దుమ్ముతో రోగాల పాలవుతున్నాం

- వెంటనే ఎన్‌హెచ్ పనులు పూర్తి చేయాలి
- ఓగులాపురం సైలానీబాబా దర్గా వద్ద జాతీయ రహదారిపై ప్రజల ధర్నా

జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న ప్రజలు

దామెర, జూన్ 15 : వరంగల్-భూపాలపట్నం జాతీయ రహదారిపై నుంచి వస్తున్న దుమ్ము, ధూళితో తాము రోగాల పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం ఓగులాపురం సైలానీబాబా దర్గా వద్ద ప్రజలు రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. దామెర క్రాస్ రోడ్డు నుంచి ఓగులాపురం సైలానీబాబా దర్గా, ఓగులాపురం వద్ద పూర్తిస్థాయిలో బీటీ నిర్మాణ పనులు జరుగలేదు. ఈ మార్గంలో కల్వర్టుల నిర్మాణం పూర్తి చేసిన అధికారులు బీటీ వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. నిత్యం ఈ మార్గం గుండా భూపాలపట్నం, ఏటూరునాగారం, భద్రచాలం నుంచి వచ్చే భారీ వాహనాలతో దుమ్ముధూళి చెలరేగి ఇళ్లల్లోకి దుమ్ము వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సమస్యను పరిష్కరించాలని ఎన్‌హెచ్ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే బీటీ రోడ్డును వేయాలని ప్రజలు డిమండ్ చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ధర్నాలో దర్గా పీఠాధిపతి సైలానీబాబా, రషీద్, మహ్మద్ అఫ్సర్‌పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న కేయూ ప్రొఫెసర్లు, పాలిటెక్నిక్ అధ్యాపకులు

నిరంతర విద్యార్థిగా ఉండాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 15 : టీచింగ్‌లో ప్రావీణ్యం సాధించాలంటే నిరంతరం విద్యార్థిగా ఉండాలని కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్ అధ్యక్షతన ప్రభుత్వ పాలిటెక్నిక్ ఇంగ్లిష్, కెమిస్ట్రీ, గణితం, భౌతికశాస్త్ర అధ్యాపకులకు నిర్వహించిన 3 వారాల 'ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం' ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రొఫెసర్ సవితాజ్యోత్స్నా, ఇంగ్లిష్ విభాగాధిపతి దీప్తిజ్యోతి, ఫిజిక్స్ విభాగాధిపతి మంజుల, గణిత శాస్త్ర విభాగాధిపతి భారవిశర్మ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు 28, 29న ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, జూన్ 15 : హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో 2024-25 సంవత్సరానికి 1.9.2015 నుంచి 31.8.2016 మధ్య జన్మించిన బాలబాలికలకు నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం జూన్ 28, 29 తేదీల్లో హనుమకొండ జేఎన్ఎస్‌లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ నాయక్ తెలిపారు. ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6x10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్‌పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ తదితర పరీక్షలు నిర్వహిస్తామని, ఇందులో అర్హత సాధించిన 20 మంది బాలురు, 20 మంది బాలికలు జూలై 9, 10న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జనన, కుల, స్టడీ ధ్రువీకరణ పత్రం, ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, 5 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు (ఒరిజినల్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) తీసుకురావాలని, మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలు మాత్రమే జిల్లా స్థాయి ఎంపికలకు అర్హులని తెలిపారు.

జాతీయ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థి ఎంపిక

శాయంపేట, జూన్ 15 : శాయంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వనం వెంకటేశ్వర్‌రావు శనివారం తెలిపారు. ఎన్ఎంఎంఎస్-2023 స్కాలర్‌షిప్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తొమ్మిదో తరగతి విద్యార్థి దాసరి జగదీశ్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

మల్లికార్జునస్వామి కల్యాణం

ఐనవోలు, జూన్ 15 : ఐనవోలు మల్లికార్జునస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మాస సంక్రమణ సందర్భంగా గొల్ల కేతమ్మ, బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జునస్వామి కల్యాణం ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. ఒగ్గు పూజారులు పెద్ద పట్నం వేశారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండితులు పురుషోత్తమశర్మ, వినాయక్‌జోషి పాల్గొన్నారు.

ప్రజలు మోదీకి గుణపాఠం చెప్పారు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

భీమదేవరపల్లి : ఆలయ భూములను పరిశీలిస్తున్న చాడ వెంకటరెడ్డి, సీపీఐ నాయకులు

ధర్మసాగర్, జూన్ 15 : ప్రజా వ్యతిరేక విధానాల వల్లే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి ప్రజలు గుణపాఠం చెప్పారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ధర్మసాగర్‌లో శనివారం జిల్లా స్థాయి సీపీఐ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పదేళ్లలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన చేశారన్నారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రశ్నించే గొంతులను అణిచివేశారన్నారు. ప్రజల సంపదను కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారని తెలిపారు. విభజన హామీలు అమలు చేయలేదన్నారు. చావు తప్పి కన్నులొట్టబోయిన చందంగా టీడీపీ, జేడీయూ మద్దతుతో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై దశల వారీగా పోరాటాలు చేస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, రాజమౌళి, లక్ష్మీనారాయణ, రవి పాల్గొన్నారు.

కొత్తకొండ ఆలయ భూములు పరిరక్షించాలి..

భీమదేవరపల్లి : కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ భూములను పరిరక్షించాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ భూములను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. భూములకు హద్దులు ఏర్పాటు చేయడమే కాకుండా వాటి పరిరక్షణకు అఖిలపక్షం కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. దేశంలో 543 ఎంపీ స్థానాలు ఉండగా, ఎన్నికైన 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. మంత్రివర్గంలో 18 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఓట్ల కోసమే ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం మరింత పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పదో తరగతి విద్యార్థులు

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హనుమకొండ : చిరునవ్వులు, ఆత్మీయ పలకరింపులు.. గురువుల సన్మానాలకు హనుమకొండలోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్ వేదికైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరులోని విజ్ఞాన జ్యోతి విద్యాలయంలో 1997-98, 1998-99లో పదో తరగతి చదివిన రెండు బ్యాచ్‌ల విద్యార్థుల సమ్మేళనం శనివారం ఎంతో ఆత్మీయంగా జరిగింది. 25 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కొందరు అమెరికాలో సెటిల్ అయ్యామని, మరికొందరు తమ పిల్లలను బాగా చదివిస్తున్నామని, పలువురు సొంత వ్యాపారాలు చేస్తున్నామంటూ తమ గురించి చెప్పుకొచ్చారు. నాటి గురువులు నర్సింగ రావు, దేవేందర్‌రావు, మల్లయ్య, బొజ్జ సురేందర్, సురేందర్, చక్రధర్, సుధాకర్, సూర్యనారాయణ, లక్ష్మీరెడ్డి, యాదగిరి (గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ పాఠశాల కరస్పాండెంట్)కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. గురువులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.

చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, బిల్లులు ఇప్పించండి..

చేనేత మంత్రికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ వినతి

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్

శాయంపేట, జూన్ 15 : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం వినతిపత్రం అందజేశారు. జూబ్లీహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి శాయంపేట చేనేత సహకార సంఘ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘంలో నిల్వ ఉన్న వస్త్రాలు తక్షణమే కొనుగోలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట సంపత్‌రావు, సత్యనారాయణరెడ్డి, కిషన్‌రావు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల, జూన్ 15 : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం